TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 307 ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.02.06.2026 పేజీలు : 8 వెల : రూ.2.00

# ప్రజా పాలనకు 'పచ్చతోరణం'!

## ప్రగతి పథంలో తెలంగాణ

## రెండున్నరేళ్లలో సాకారం అవుతున్న 'ఆరు గ్యారెంటీల' హామీలు

## హైడ్రా, మూసీ పునరుజ్జీవంతో మారుతున్న విశ్వనగరం రూపురేఖలు

## రికార్డు స్థాయిలో కొలువుల భర్తీతో యువతకు కొండంత భరోసా

## రుణమాఫీ, సన్న బియ్యం, ఉచిత విద్యుత్ తో సంక్షేమ సునామీ

## ఐటీ, పరిశ్రమల రాకతో ద్వితియ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్న ఉపాధి

## సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో సత్తా చాటుతున్న సమర్థ మంత్రివర్గం

## జూన్ రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక విశ్లేషణ





హైదరాబాద్, (అమృత్ తెలంగాణ): తెలంగాణ రాష్ట్రం పన్నెండో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముస్తాబవుతోంది. పదేళ్ల పాటు ఒకే తరహా పాలనలో సాగిన రాష్ట్రం.. 2023 డిసెంబర్ లో చారిత్రక తీర్పుతో సరికొత్త నాయకత్వానికి పట్టం కట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటితో సరిగ్గా రెండున్నరేళ్లు పూర్తి కావస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం 'ప్రజా పాలన' పేరుతో సరికొత్త విప్లవానికి తెరలేపిన కాంగ్రెస్ సర్కారు.. ఈ ముప్పై నెలల కాలంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోంది. ఒకవైపు ఖజానాలో నిధుల కొరత, గత ప్రభుత్వాల అప్పుల భారం వెంటాడుతున్నా.. ఎక్కడా వెనక్కి తగ్గకుండా విప్లవాత్మక నిర్ణయాలతో అడుగులు వేస్తోంది. ఆరు గ్యారెంటీల అమలు మొదలుకొని.. మూసీ పునరుజ్జీవం, హైడ్రా ఏర్పాటు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వరకు ఎన్నో చారిత్రక ఘట్టాలకు ఈ రెండున్నరేళ్ల పాలన సాక్ష్యంగా నిలిచింది. పారదర్శకతే ఆయుధంగా, సమిష్టి కృషితో సాగుతున్న రేవంత్ రెడ్డి మంత్రివర్గ పాలనపై ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 'అమృత్ తెలంగాణ' ప్రత్యేక విశ్లేషణాత్మక కథనం.

### సంక్షేమం.. ఆరు గ్యారెంటీలు

అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుపై దృఢ సంకల్పంతో ముందుకెళ్తోంది. ఈ ముప్పై నెలల్లో కోట్లాది మంది పేదలకు నేరుగా ప్రభుత్వ పథకాలను చేరువ చేసింది. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ (జీరో టికెట్) సౌకర్యాన్ని కల్పించింది. గత రెండున్నరేళ్లుగా ప్రతిరోజూ పదుల లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తూ వేలాది కోట్ల రూపాయల రవాణా ఖర్చులను ఆదా చేసుకున్నారు. ఇందుకోసం ప్రభుత్వం ఆర్టీసీకి ఎప్పటికప్పుడు నిధులు చెల్లిస్తూ ఆ సంస్థను లాభాల బాట పట్టించింది. దీనికి తోడు అర్హులైన పేద కుటుంబాలకు రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీని నిరాటంకంగా కొనసాగిస్తోంది. ఈ రెండున్నరేళ్లలో లక్షలాది మంది గృహిణులు సబ్సిడీ సిలిండర్లతో లబ్ధి పొందారు.

### గృహ జ్యోతి – పేదలకు వెలుగులు

ప్రతి నెలా రెండు వందల యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించుకునే గృహాలకు జీరో కరెంట్ బిల్లులు జారీ చేసే 'గృహ జ్యోతి' పథకం అత్యంత విజయవంతంగా సాగుతోంది. గత ముప్పై నెలలుగా రాష్ట్రంలోని దాదాపు నలభై లక్షల పైచిలుకు కుటుంబాలు కరెంట్ బిల్లుల బాధ లేకుండా ఊరట పొందాయి. ఇందుకు అవసరమైన కోట్లాది రూపాయల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది.

### రైతు భరోసా, వ్యవసాయ విప్లవం

ఎన్నికల హామీలో అత్యంత క్లిష్టమైన రూ.రెండు లక్షల వ్యవసాయ రుణమాఫీని ఈ రెండున్నరేళ్లలో దశలవారీగా పూర్తి చేసి రైతుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుంది. రూ.31 వేల కోట్లకు పైగా నిధులను సమీకరించి బ్యాంకుల ద్వారా నేరుగా రైతుల రుణాలను మాఫీ చేసింది. దొంగల పాలవుతున్న పాత రైతుబంధు విధానాన్ని ప్రక్షాళన చేసి.. నిజమైన సాగుదారులకు మాత్రమే మేలు జరిగేలా 'రైతు భరోసా' అమలును గాడిలో పెట్టింది. ప్రతి సీజన్ లో పంట పెట్టుబడి సాయం అందిస్తూ అన్నదాతకు అండగా నిలుస్తోంది.

### ఇందిరమ్మ ఇండ్లు – సొంతింటి కల సాకారం

సొంత ఇల్లు లేని పేదల కోసం 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాన్ని ప్రారంభించి ఈ రెండున్నరేళ్లలో భారీ పురోగతి సాధించింది. సొంత స్థలం ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నారు. తొలి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసి నిర్మాణాలు వేగవంతం చేసింది. ఇప్పటికే వేలాది ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావచ్చి లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేస్తున్నారు. ఇప్పుడు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నుంచి రెండో విడత ఇళ్ల మంజూరుకు సిద్ధమవుతున్నది.

### యువ వికాసం – కొలువుల జాతర

పదేండ్లుగా నిరాశలో ఉన్న నిరుద్యోగ యువతకు ఈ ముప్పై నెలల కాలం స్వర్ణయుగంగా మారింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి 'టీజీపీఎస్సీ'గా మార్చింది. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 పరీక్షలను క్యాలెండర్ ప్రకారం పకడ్బందీగా నిర్వహించింది. ఏకంగా పదకొండు వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయులను స్కూళ్లకు పంపింది. నర్సింగ్, సింగరేణి, పోలీస్, గురుకుల ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి వేలాది నియామక పత్రాలను యువతకు అందజేసి చరిత్ర సృష్టించింది.

### చేయూత – ఆరోగ్య భద్రత

' రాజీవ్ ఆరోగ్యశ్రీ' పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి పేదలకు ఖరీదైన వైద్యాన్ని చేరువ చేసింది. ఈ రెండున్నరేళ్లలో ఎంతో మంది పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో పైసా ఖర్చు లేకుండా పెద్ద ఆపరేషన్లు చేయించుకున్నారు. కేవలం సంక్షేమానికే పరిమితం కాకుండా మౌలిక సదుపాయాల కల్పనలో, పెట్టుబడుల ఆకర్షణలో కాంగ్రెస్ సర్కారు ఈ రెండున్నరేళ్లలో సరికొత్త రికార్డులు సృష్టించింది.

### హైడ్రా సంచలనం

హైదరాబాద్ మహానగర పరిధిలో చెరువుల కబ్జాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన 'హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ' (హైడ్రా) ఈ ముప్పై నెలల్లో అద్భుత ఫలితాలు సాధించింది. బడా బాబుల ఆక్రమణల్లో ఉన్న ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలోని వేలాది అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. వందలాది చెరువులకు పునర్జీవం పోసింది. మూసీ పునరుజ్జీవం: అత్యంత కలుషితంగా మారిన మూసీ నదిని లండన్ థేమ్స్ నది తరహాలో సుందరీకరించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పట్టాలెక్కించింది. ఈ రెండున్నరేళ్లలో ప్రాజెక్టు డీపీఆర్ లు పూర్తి చేసి, మురుగు నీరు నదిలో కలవకుండా భారీ ఎత్తున మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నిర్మాణాన్ని పూర్తి చేస్తోంది. నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించి పనులు వేగవంతం చేసింది.

### ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్ లోని ముచ్చర్ల వద్ద అద్భుతమైన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ' (ఫ్యూచర్ సిటీ) పనులను వేగవంతం చేసింది. ఈ రెండున్నరేళ్లలో దావోస్, అమెరికా పర్యటనల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి వేలాది కోట్ల విదేశీ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చారు. మెట్రో ఫేజ్–2 పనులను ఫ్యూచర్ సిటీ వరకు విస్తరిస్తూ రవాణా సౌకర్యాలను మెరుగుపరిచారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి ప్రపంచస్థాయి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' ద్వారా ఇప్పటికే ఎంతోమంది యువత కార్పొరేట్ కొలువులు సాధించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటేలా రాష్ట్ర సంక్షిప్త నామాన్ని టీఎస్ నుంచి 'టీజీ' గా మార్చారు. అందెశ్రీ రచించిన 'జయ జయ హే తెలంగాణ' గీతాన్ని అధికారిక రాష్ట్ర గీతంగా ఆమోదించి నిత్యం ఆలపించేలా చర్యలు తీసుకున్నారు.

### సమిష్టి కృషితో సత్తా చాటుతున్న మంత్రులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ పాలనను వికేంద్రీకరించారు. ప్రతి మంత్రి తమ శాఖల్లో గత రెండున్నరేళ్లుగా వినూత్న మార్పులు తీసుకొచ్చి ప్రజాదరణ పొందుతున్నారు.

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ( ఆర్థిక, విద్యుత్ శాఖ):

ఈ ముప్పై నెలల్లో మూడు బడ్జెట్లను విజయవంతంగా సభలో ప్రవేశపెట్టారు. ఒకవైపు పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్దుతూనే, గృహ జ్యోతి, మహాలక్ష్మి, రుణమాఫీ వంటి భారీ వ్యయంతో కూడిన పథకాలకు నిధుల కొరత లేకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించారు. కరెంటు కోతలు లేకుండా విద్యుత్ సంస్థలను లాభాల బాట పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### మంత్రి దామోదర రాజనర్సింహ ( వైద్య, ఆరోగ్య శాఖ )

ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవన నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తున్నారు. కొత్త మెడికల్, నర్సింగ్ కళాశాలలను అందుబాటులోకి తేవడంతో పాటు స్టాఫ్ నర్సులు, వైద్యుల పోస్టులను రికార్డు స్థాయిలో భర్తీ చేశారు.

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ( నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ )

గత ప్రభుత్వంలో కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలపై జ్యుడీషియల్ విచారణ చేపట్టి బాధ్యులను బోనెక్కించారు. కృష్ణా, గోదావరి జలాల వినియోగంలో పక్క రాష్ట్రాలతో పకడ్బందీగా వ్యవహరిస్తూ తెలంగాణ హక్కులను కాపాడారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు 'సన్న బియ్యం' సరఫరా చేసే బృహత్తర పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారు.

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు (ఐటీ, పరిశ్రమల శాఖ)

హైదరాబాద్ ఐటీ రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడంతో పాటు వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ కంపెనీలను తీసుకురావడంలో విశేష కృషి చేశారు. కొత్త ఎంఎస్ఎంఈ పాలసీతో చిన్న తరహా పరిశ్రమలకు ప్రాణం పోశారు. జీనోమ్ వ్యాలీ విస్తరణతో లైఫ్ సైన్సెస్ రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు.

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ( ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ):

రాష్ట్రానికి తలమానికంగా మారనున్న 'రీజినల్ రింగ్ రోడ్డు' (ఆర్ఆర్ఆర్) భూసేకరణను విజయవంతంగా కొలిక్కి తెచ్చి పనులకు శ్రీకారం చుట్టారు. కేంద్రంతో నిరంతర చర్చల ద్వారా వేల కోట్ల రూపాయలతో కొత్త జాతీయ రహదారులను రాష్ట్రానికి రప్పించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రహదారుల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించారు.

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ( రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ)

గత ప్రభుత్వ హయాంలో రైతుల పాలిట శాపంగా మారిన 'ధరణి' పోర్టల్ ను రద్దు చేసి, అత్యంత పారదర్శకమైన 'భూమాత' పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. రెవెన్యూ ట్రిబ్యునళ్ల ద్వారా లక్షలాది భూ సమస్యలను పరిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు.

### మంత్రి పొన్నం ప్రభాకర్ (రవాణా, బీసీ సంక్షేమ శాఖ )

ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణాన్ని అత్యంత సమర్థవంతంగా అమలు చేయించారు. వేలాది కొత్త ఎలక్ట్రిక్, సూపర్ లగ్జరీ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీని లాభాల బాట పట్టించారు. బీసీ కులగణనను పకడ్బందీగా పూర్తి చేయించి, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు గట్టి పునాదులు వేశారు. బీసీ గురుకులాలను కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దారు.

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ( వ్యవసాయ శాఖ )

సమస్యాత్మకమైన రుణమాఫీ ప్రక్రియను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని విజయవంతంగా పూర్తి చేయించారు. రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఆయిల్ పామ్ సాగును విస్తరించారు. ఫసల్ బీమా యోజన (పంటల బీమా) పథకాన్ని తిరిగి అమలు చేసి ప్రకృతి విపత్తుల సమయంలో అన్నదాతలకు భరోసా ఇచ్చారు.

### మంత్రి సీతక్క (పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ)

గ్రామ పంచాయతీలను నిధుల కొరత నుంచి గట్టెక్కించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రికార్డు స్థాయిలో వేలాది కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా అడుగులు వేశారు. అంగన్ వాడీలను ఆధునీకరించి చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకున్నారు.

### మంత్రి కొండా సురేఖ (అటవీ, దేవాదాయ శాఖ)

రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు అటవీ సంరక్షణ చర్యలను కఠినతరం చేశారు. ఆక్రమణలకు గురైన అటవీ భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం, వేములవాడ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి పనులు వేగవంతం చేశారు. ఆలయాల ఆదాయం దారిమళ్లకుండా పారదర్శకత తీసుకొచ్చారు.

### మంత్రి జూపల్లి కృష్ణారావు ( ఎక్సైజ్, పర్యాటక శాఖ)

రాష్ట్ర నలుమూలలా ఉన్న చారిత్రక, పర్యాటక ప్రాంతాలకు మహర్దశ తీసుకొచ్చారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక టూరిజం పాలసీని అమలు చేశారు. ఎక్సైజ్ శాఖలో అక్రమాలను అరికట్టి, గుడుంబా, గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపారు. సరిగ్గా రెండున్నరేళ్ల క్రితం నిరాశ, నిస్పృహల్లో ఉన్న తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక కొత్త ఆశాకిరణంలా ఉదయించింది.

గడిచిన ముప్పై నెలల పాలన కేవలం ఆరంభం మాత్రమేనని, రాబోయే రెండున్నరేళ్లలో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపడమే లక్ష్యంగా రేవంత్ సర్కారు అడుగులు వేస్తోంది. జూన్ రెండున జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఈ ప్రగతి ప్రస్థానానికి సజీవ సాక్ష్యంగా నిలవనున్నాయి.



# ఉమ్మడి ఆదిలాబాద్.. ప్రగతి జిందాబాద్ !

## ఇన్ చార్జి మంత్రిగా జూపల్లి మార్క్ పాలన
## నాలుగు జిల్లాల్లో పరుగులు పెడుతున్న సంక్షేమం
## గడపగడపకూ చేరుతున్న ఆరు గ్యారెంటీల ఫలాలు
## పర్యాటక రంగానికి మహర్దశ.. ఏజెన్సీలో మౌలిక వసతులు
## రూపురేఖలు మార్చుకుంటున్న ఉత్తర తెలంగాణ ముఖద్వారం



మంత్రి జూపల్లి కృష్ణారావు...ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు

ఆదిలాబాద్, (అమృత్ తెలంగాణ): ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి దశాబ్దాలుగా వెనుకబాటుకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇప్పుడు ప్రగతిపథంలో దూసుకుపోతోంది. ఉత్తర తెలంగాణ ముఖద్వారమైన ఈ ప్రాంతానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇన్ చార్జి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల రూపురేఖలు మార్చేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. నిరంతర సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలతో అధికారులను పరుగులు పెట్టిస్తూ దార్శనికుడిగా ముందుకెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ఏజెన్సీలోని మారుమూల గూడేల వరకు చేర్చడంలో జూపల్లి విజయవంతమయ్యారు. పర్యాటక శాఖ మంత్రిగా ఉమ్మడి జిల్లా ప్రకృతి సోయగాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. ఈ రెండున్నరేళ్ల ప్రజా పాలనలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాధించిన ప్రగతి, ప్రజలకు చేకూరిన లబ్ధిపై ప్రత్యేక విశ్లేషణ.

### మారుమూల పల్లెలకు ఆరు గ్యారెంటీల ఫలాలు

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముందంజలో ఉంది. ముఖ్యంగా 'మహాలక్ష్మి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఏజెన్సీ మహిళలకు వరంలా మారింది. కూలి పనులకు, అటవీ ఉత్పత్తుల విక్రయాలకు పట్టణాలకు వెళ్లే గిరిజన మహిళలకు రవాణా ఖర్చులు పూర్తిగా మిగిలాయి. దీనికి తోడు రూ.500 కే వంట గ్యాస్ సిలిండర్ పథకం అడవి బిడ్డల కష్టాలను తీర్చింది. కట్టెల పొయ్యితో అనారోగ్యం పాలయ్యే గిరిజన మహిళలు నేడు సబ్సిడీ గ్యాస్ తో ఊరట పొందుతున్నారు. 'గృహ జ్యోతి' కింద రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంతో నాలుగు జిల్లాల్లోని లక్షలాది పేద కుటుంబాలకు కరెంట్ బిల్లుల భారం తప్పింది. ఈ పథకాలన్నీ అర్హులకు అందేలా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతి నెలా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేశారు.

### అన్నదాతలకు ఆసరా.. రికార్డు స్థాయిలో రుణమాఫీ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. పత్తి, సోయాబీన్, పప్పుదినుసులు ఇక్కడ ఎక్కువగా పండిస్తారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయే ఇక్కడి రైతులకు ప్రభుత్వం అమలు చేసిన రూ. రెండు లక్షల రుణమాఫీ సంజీవనిలా పనిచేసింది. మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లోని లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి వేల కోట్ల రూపాయల రుణమాఫీ నిధులు నేరుగా జమ అయ్యాయి. దళారుల బెడద లేకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి, పత్తి, సోయా రైతులకు మద్దతు ధర దక్కేలా జూపల్లి ప్రత్యేక చొరవ చూపారు. 'రైతు భరోసా' కింద పంట పెట్టుబడి సాయం సకాలంలో అందిస్తూ రైతన్నలకు కొండంత అండగా నిలిచారు.

### పర్యాటక రంగానికి మహర్దశ.. నిధుల వరద

తన సొంత శాఖ అయిన టూరిజం (పర్యాటక) రంగాన్ని ఉమ్మడి జిల్లాలో అభివృద్ధి చేసేందుకు జూపల్లి కృష్ణారావు కంకణం కట్టుకున్నారు. ప్రకృతి అందాలకు నెలవైన ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక హబ్ గా మార్చే బృహత్తర ప్రణాళికను అమలు చేస్తున్నారు. ప్రసిద్ధ కుంతాల, పోచెర జలపాతాల వద్ద పర్యాటకులకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తున్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్, కడెం ప్రాజెక్టు పరిసరాల్లో 'ఎకో టూరిజం' ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. నిర్మల్ లోని హస్తకళలు, కొయ్య బొమ్మల తయారీదారులకు ప్రోత్సాహం అందిస్తూ వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక గిరిజన యువతకు ఉపాధి కల్పించాలన్నదే లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులను ఇన్ చార్జి మంత్రి మంజూరు చేయించారు.

### ఐటీడీఏకు పూర్వవైభవం.. మెరుగైన మౌలిక వసతులు

గత ప్రభుత్వాల హయాంలో నిర్వీర్యమైన ఉట్నూరు ఐటీడీఏ (సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ) కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్వవైభవం తీసుకొచ్చింది. ఇన్ చార్జి మంత్రి ఆదేశాలతో ఐటీడీఏ అధికారులు గిరిజన గూడేల్లో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నారు. దశాబ్దాలుగా సరైన రోడ్లు లేని ఎన్నో మారుమూల తండాలకు, గూడేలకు తారు రోడ్లు నిర్మించారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో నాణ్యమైన భోజనం, ఇంగ్లిష్ మీడియం బోధన అందేలా పర్యవేక్షణ పెంచారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ.. ఆదిలాబాద్ లోని రిమ్స్ (రాజీవ్ గాంధీ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) తో పాటు మంచిర్యాల, ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించారు. 'రాజీవ్ ఆరోగ్యశ్రీ' పరిమితిని పది లక్షలకు పెంచడంతో ఏజెన్సీలోని పేదలకు ఖరీదైన వైద్యం ఉచితంగా అందుతోంది.

### నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. సింగరేణి కార్మికులకు అండ

సొంత ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ ఇండ్లు' పథకం కింద ఉమ్మడి జిల్లాకు వేలాది ఇండ్లను మంత్రి జూపల్లి మంజూరు చేయించారు. నియోజకవర్గాల వారీగా అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల నిర్మాణాలకు నిధులు విడుదల చేస్తున్నారు. మరోవైపు మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సింగరేణి కార్మికుల సంక్షేమం, వారి కుటుంబాలకు మెరుగైన వైద్యం, కార్మిక వాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చిస్తున్నారు.

ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగాఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా.. నేడు ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దార్శనికత, నిరంతర కృషితో అభివృద్ధికి చిరునామాగా మారుతోంది. ఆరు గ్యారెంటీల అమలుతో పేదల బతుకుల్లో వెలుగులు నింపుతూ, పర్యాటక, మౌలిక రంగాల్లో అద్భుత ప్రగతి సాధిస్తూ ముందుకు సాగుతోంది.



















# మార్కెట్ యార్డులో 'శ్రీకాంత్' కొత్త వెలుగులు

## అన్ని విధాలుగా మార్కెట్ కమిటీని అభివృద్ధి చేస్తా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మార్కెట్ యార్డ్ లో రైతులకు అన్నం పెడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం



మీడియాతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అదిలాబాద్ మార్కెట్ కమిటీ ఆఫీస్



అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ బ్యూరో న్యూస్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేళ, ఆదిలాబాద్ జిల్లా రైతాంగం ముఖచిత్రం సరికొత్తగా మారుతోంది. వ్యవసాయాన్ని కేవలం ఒక వృత్తిగా కాకుండా, దానిని ఒక పండుగలా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, తనదైన శైలిలో పాలనను పరుగులు పెట్టిస్తున్నారు. "రానున్న రెండు సంవత్సరాల కాలంలో రైతులు ఎలాంటి బాధలు పడకుండా, మార్కెట్ కమిటీని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతాను" అని ప్రకటించిన తీరు, అన్నదాతల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. బాధ్యతలు చేపట్టినప్పటి నుండి నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నారు. మార్కెట్ యార్డులో అత్యాధునిక సౌకర్యాల కల్పన, అవినీతి రహిత పాలనను అందించడం ద్వారా, రైతులకు కమిటీపై ఉన్న నమ్మకాన్ని రెట్టింపు చేశారు. శ్రీకాంత్ రెడ్డి విజన్, చిత్తశుద్ధి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిలో ఒక కీలక మలుపుగా మారబోతున్నాయి.

### పారదర్శక పాలన – రైతే పరమావధి !

రైతుల సలహాలు, సూచనలే పరిపాలనా యంత్రానికి ప్రధాన ఇంధనాలని బోరంచు శ్రీకాంత్ రెడ్డి నమ్ముతారు. రైతులు కేవలం వినియోగదారులు మాత్రమే కాదు, వారు మార్కెట్ కమిటీకి వెన్నెముక వంటివారని పదే పదే గుర్తుచేస్తుంటారు. మార్కెట్ యార్డుకు వచ్చే ప్రతి రైతును గౌరవపూర్వకంగా చూసుకోవాలని, పంటకు సరైన ధర లభించేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించి, రైతులు నేరుగా తమ పంటను విక్రయించుకునేలా పారదర్శకమైన వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. రైతులు తమ సలహాలను నేరుగా ఫోన్ ద్వారా లేదా స్వయంగా కలిసి చెప్పవచ్చని, ప్రతి సూచనను సానుకూలంగా స్వీకరించి, వాటిని అమలు చేస్తానని భరోసా ఇచ్చారు. రైతుల కోసం ఒక ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, సమస్య ఏదైనా సరే వెంటనే పరిష్కారం చూపే యంత్రాంగాన్ని సిద్ధం చేశారు. రైతుల ఆత్మగౌరవాన్ని పెంచేలా వ్యవహరిస్తున్న తీరు, మార్కెట్ కమిటీకి ఒక నూతన ఉత్తేజాన్ని ఇస్తోంది. నిజాయితీ గల పాలనతో రైతులకు ఇప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేని పరిస్థితి ఏర్పడింది.

### యుద్ధ ప్రాతిపదికన – వసతుల కల్పనలో వేగం!

మార్కెట్ యార్డులో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న లేబర్ సమస్యను, జిల్లా కలెక్టర్ సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కావడం వల్ల మార్కెట్ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు కనీస వసతులు కల్పించడంలో భాగంగా మార్కెట్ ప్రాంగణంలోనే నాణ్యమైన, పౌష్టికాహారంతో కూడిన భోజన వసతిని మార్కెట్ కమిటీ రైతులకు ఐదు రూపాయలకు భోజనం ఇస్కాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రైతులకు కల్పిస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అత్యాధునిక వాటర్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయడం ద్వారా, రైతుల ఆరోగ్యంపై ఉన్న శ్రద్ధను చాటుకున్నారు. గోదాంల కొరత తీర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, మరిన్ని గిడ్డంగులను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రతి రైతుకు అన్ని విధాలుగా సహకారం అందించడం, పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, రవాణా ఇబ్బందులను తొలగించడం వంటి అంశాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల మార్పులు, రైతుల దైనందిన కష్టాలను తొలగించి, వారిలో నూతన చైతన్యాన్ని నింపుతున్నాయి.

### సమష్టి కృషితో – అభివృద్ధి పథంలో అగ్రనేతలు !

అభివృద్ధి ప్రస్థానంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల సమన్వయం, ప్రోత్సాహం ఎంతో కీలక పాత్ర పోషిస్తోంది. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి సుదీర్ఘ అనుభవం, మార్కెట్ యార్డు పనితీరుపై ఉన్న అపారమైన పట్టు శ్రీకాంత్ రెడ్డి నిర్ణయాలకు నిరంతరం తోడ్పడుతున్నాయి. జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్, ఆదిలాబాబాద్ నియోజికవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో, పార్టీ శ్రేణులను ఏకం చేస్తూ ప్రతి కార్యాన్ని విజయవంతం చేస్తున్నారు. అదేవిధంగా, పట్టణ ప్రెసిడెంట్ ఖిజర్ పాషా క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ, మార్కెట్ కమిటీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సామాన్య రైతులకు చేరేలా అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ నాయకుల సమష్టి కృషి, సమన్వయం ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఏకతాటిపై నిలిచాయి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్యుడికి, ముఖ్యంగా రైతుకు సేవ చేయడమే ప్రధాన అజెండా అని నిరూపిస్తున్నారు. పార్టీ అధిష్టానం ఆశయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో, ఈ బలమైన నాయకత్వ బృందం ఎంతో కీలకంగా వ్యవహరిస్తోంది.

### ప్రజాదరణ – అధిష్టాన మెచ్చే పాలన !

జిల్లాలో పారదర్శకతను పెంచేందుకు, ప్రభుత్వ ఆదేశాలకు లోబడి పనిచేస్తున్న తీరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టిని ఆకర్షిస్తోంది. అభివృద్ధి అనేది కేవలం గోడలకే పరిమితం కాకుండా, ప్రతి రైతు ఆత్మగౌరవాన్ని పెంచేదిగా ఉండాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. "నేను మీవాడిని, సమస్య నా సమస్య" అనే భావనతో రైతులతో మమేకమవుతున్న తీరు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ప్రజాదరణను తీసుకువస్తోంది. రాజకీయాలకు అతీతంగా రైతుల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలు గమనిస్తున్నారు. చేస్తున్న ప్రతి పనిలో ఒక స్పష్టమైన విజన్ కనిపిస్తోంది. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కాకుండా, ప్రతి పైసా రైతు సంక్షేమం కోసమే వెచ్చించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పనితీరుపై వస్తున్న సానుకూల స్పందన, అధిష్టానం దృష్టిలో స్థానాన్ని మరింత మెరుగుపరుస్తోంది. ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా, పార్టీ గర్వపడేలా మార్కెట్ కమిటీని తీర్చిదిద్దుతున్నారు. ఇటువంటి నాయకుడు ఉండటం వల్ల ఆదిలాబాద్ రైతులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవనే నమ్మకం అందరిలో నెలకొంది.

### సరికొత్త చరిత్ర – విజయపథంలో ఆదిలాబాద్!

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవపు అపురూప వేళ, బోరంచు శ్రీకాంత్ రెడ్డి నాయకత్వంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ సరికొత్త అభివృద్ధి శకాన్ని ఆవిష్కరిస్తోంది. రైతుల సంక్షేమం, మార్కెట్ సమగ్రాభివృద్ధి, పారదర్శక పాలనా పటిమల కలబోతతో సాగుతున్న ఈ ప్రస్థానం, జిల్లా అన్నదాతలకు నమ్మకమైన కొండంత భరోసానిస్తోంది. నాయకత్వ బృందం ప్రదర్శిస్తున్న అచంచల చిత్తశుద్ధి, సమష్టి సమన్వయం ఇలాగే కొనసాగితే, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ తెలంగాణకే గర్వకారణమైన తలమానికంగా నిలుస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. అన్నదాతలను ఆర్థికంగా సమున్నత శిఖరాలపై నిలబెట్టడమే శ్రీకాంత్ రెడ్డి నిర్దేశించుకున్న ప్రథమ లక్ష్యం. ఆయన సాగిస్తున్న ఈ అభివృద్ధి యజ్ఞంలో దక్కుతున్న ప్రతి విజయం ఆదిలాబాద్ జిల్లా రైతులందరి సమిష్టి గెలుపు. ఇదే స్ఫూర్తితో, ఇదే కృతనిశ్చయంతో సాగుతున్న పయనం, మార్కెట్ కమిటీని సువర్ణాధ్యాయాల దిశగా విజయపథంలో నడిపించడం ఖాయం. పతి సోమవారం రైతులకు నుండి ఫిర్యాదులను స్వీకరిస్తాను అన్నారు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా ప్రజలకు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు













# యూత్ పవర్ ఎంట్రీ.. ఆదిలాబాద్ పట్టణ ప్రగతికి సరికొత్త రెక్కలు !

## అఖిలపక్ష మద్దతు -- ఆదర్శవంతమైన నూతన ప్రస్థానం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ బ్యూరో న్యూస్ ఆదిలాబాద్ మునిసిపాలిటీ పరిధిలో స్థానిక వార్డుల అభివృద్ధి సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. సాధారణంగా అధికార పక్షం అండదండలు, పార్టీ మద్దతు ఉంటేనే నిధులు వస్తాయనే పాత నమ్మకాలను పటాపంచలు చేస్తూ, ఇక్కడ ఒక అద్భుతమైన రాజకీయ ప్రస్థానం ఆవిష్కృతమైంది. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం స్వతంత్ర కౌన్సిలర్ల సంపూర్ణ మద్దతుతో మునిసిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన బండారి అనూష సతీశ్, నేడు తన అద్భుతమైన కార్యదక్షతతో యావత్ తెలంగాణ రాష్ట్రంలోనే ఒక నిదర్శనంగా, ఆదర్శంగా నిలుస్తున్నారు. సైన్స్ గ్రాడ్యుయేట్ అయిన ఆమె, తన బి.ఎస్సీ. విద్యాభ్యాసంలో అలవర్చుకున్న విశ్లేషణాత్మక ఆలోచనను, క్రమశిక్షణను మునిసిపల్ పరిపాలనలో చక్కగా అన్వయిస్తున్నారు. రాజకీయ సమీకరణాల కంటే ప్రజా సంక్షేమమే పరమావధిగా సాగుతున్న ఈ ప్రగతి ప్రయాణం స్థానికంగా సరికొత్త నమ్మకాన్ని నింపింది. అన్ని వర్గాల కౌన్సిలర్లను ఏకతాటిపైకి తెస్తూ ఆమె సాగిస్తున్న సమన్వయ పరిపాలన, మునిసిపల్ చట్టాలపై ఆమెకున్న పట్టు నేడు రాష్ట్రస్థాయిలో చర్చనీయాంశంగా మారాయని స్థానిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

### అధిష్ఠాన ఆశీస్సులు -- యువ నాయకత్వానికి పట్టాభిషేకం

కేవలం పదవుల కోసం కాకుండా, ఆదిలాబాద్ పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఆమె ప్రస్తుతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఒక విద్యావంతురాలైన పాలకురాలిగా అధికార పక్షం అండతో పట్టణానికి భారీగా నిధులు సాధించడమే లక్ష్యంగా సాగుతున్న ఆమె అడుగులకు స్థానికంగా భారీ మద్దతు లభిస్తోంది. దీనికి తోడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్ఠానం సూచనలు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్, నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి చొరవతో ఆదిలాబాద్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే చురుకైన యువ నాయకుడు ఖిజర్ పాషకు పట్టణ బాధ్యతలు అప్పగించడం వంటి పరిణామాలు చైర్‌పర్సన్‌కు రాజకీయంగా, పరిపాలనాపరంగా కలిసివచ్చే అవకాశాలను అధికం చేస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నూతన నాయకత్వ సమన్వయం పట్టణ ప్రగతిని మరింత వేగవంతం చేయడమే కాకుండా, ప్రజలకు మరియు మునిసిపల్ యంత్రాంగానికి మధ్య ఒక బలమైన వారధిలా పనిచేస్తోందని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేస్తూనే, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేర్చడంలో ఈ బృందం దూసుకుపోతోంది.

### మౌలిక వసతుల జోరు -- కంటికి కనిపించే అభివృద్ధి

వార్డు ప్రజల ప్రాథమిక అవసరాలైన అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత సిమెంట్ రహదారులు, రాత్రి వేళల్లో వెలుగులు విరజిమ్మే వీధి దీపాల (స్ట్రీట్ లైట్స్) ఆధునీకరణపై ఇక్కడ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది. బండారి అనూష సతీశ్ నాయకత్వంలో మునుపెన్నడూ లేని విధంగా మెరుగైన సదుపాయాలు ప్రజలకు చేకూర్చడానికిరీహ్యా రీతిలో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నారు. దశాబ్దాలుగా వేధిస్తున్న మురుగునీటి సమస్యలకు శాశ్వత ముగింపు పలుకుతూ, ప్రతి గల్లీలో హై-మాస్ట్, ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసి ప్రజల భద్రతను పటిష్టం చేశారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా మ్యాపింగ్ చేసి, కల్వర్టుల నిర్మాణాలను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేసి, 24 గంటల్లోనే సమస్యలను పరిష్కరిస్తూ సుపరిపాలన అందిస్తున్నట్లు సమాచారం.

### దూరదృష్టితో జల సంకల్పం -- రూ . 54 కోట్ల నీటి ప్రాజెక్టు

పట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన భవిష్యత్తు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇందులో భాగంగా చనాక-కోరట బ్యారేజీ మరియు లాండ సంగ్వి ప్రాజెక్టుల ద్వారా ఆదిలాబాద్‌కు సమృద్ధిగా నీటి వసతి కల్పించేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ బృహత్తర తాగునీటి పథకానికి సంబంధించి మొత్తం రూ. 54 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం కాగా, ప్రస్తుతం అందులో రూ. 48 కోట్లతో పనులు క్షేత్రస్థాయిలో అత్యంత వేగంగా పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాబోయే ముప్పై నలభై ఏళ్ల వరకు పట్టణంలో నీటి కొరత అనే మాటే వినిపించదని అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని అందించడమే కాకుండా, నీటి వృథాను అరికట్టేందుకు ఆధునిక వాల్వ్ సిస్టమ్‌ను కూడా ఈ పనుల్లో భాగంగా ప్రవేశపెడుతున్నారు.

### రూ . 120 కోట్ల నిధుల వేట -- కార్పొరేట్ రేంజ్‌లో లోకల్ వార్డులు

పట్టణ రూపురేఖలను సంపూర్ణంగా మార్చడమే లక్ష్యంగా భారీ నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా పట్టణవ్యాప్తంగా భారీ అభివృద్ధి పనుల కోసం రూ. 100 కోట్ల ప్రత్యేక ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగింది. వీటితో పాటు అత్యంత కీలకమైన అంతర్గత రోడ్లు, ఆధునిక అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నెట్‌వర్క్ నిర్మాణం కోసం యుసిఎఫ్ కింద మరో రూ. 20 కోట్ల ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపారు. ఈ నిధులు మంజూరైతే వార్డుల ముఖచిత్రం అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులతో సరికొత్తగా వెలిగిపోనుంది. కేవలం ప్రతిపాదనలకే పరిమితం కాకుండా, స్వయంగా రాజధానిలో సంభందిత శాఖల మంత్రులను, ఉన్నతాధికారులను సంప్రదిస్తూ నిధుల విడుదలకు ఆమె గట్టి ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.



అదిలాబాద్ మున్సిపల్ ఆఫీస్ దృశ్యం

### గ్రీన్ ఎనర్జీ విప్లవం -- వినూత్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్

సాంకేతికతను, పర్యావరణ హితాన్ని జోడిస్తూ మునిసిపాలిటీ పరిధిలో విద్యుత్ ఖర్చులను భారీగా తగ్గించేందుకు ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు గాను ప్రత్యేకంగా ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు పక్కా ప్రణాళికను చేపడుతున్నట్లు బాధ్యులు తెలిపారు. కేవలం సంప్రదాయ పద్ధతుల్లోనే కాకుండా, ఇటు మౌలిక వసతులు అటు పునరుత్పాదక గ్రీన్ ఇంధన వనరుల వినియోగంలో ఆదిలాబాద్ మునిసిపాలిటీని రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా నిలిపేందుకు అహర్నిశలు కృషి సాగుతోంది. సోలార్ ప్లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ను మునిసిపల్ అవసరాలకు వాడుకోవడం వల్ల ఏటా ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయల ఆదా లభించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు పర్యావరణ స్పృహను చాటిచెప్పినట్లవుతుంది.

### ప్రగతి పంథాలో సరికొత్త రికార్డు

ఆదిలాబాద్ మునిసిపాలిటీ కేవలం ఒక పట్టణ పాలనా విభాగం మాత్రమే కాదు, నేడు సరికొత్త ఆలోచనలకు మరియు అద్భుతమైన రాజకీయ సమన్వయానికి ఒక సజీవ ప్రయోగశాల. పాత రాజకీయ పంతాలను పక్కనబెట్టి, చదువుకున్న చైర్‌పర్సన్ సమర్థత అధిష్ఠాన ఆశీస్సులతో రూపుదిద్దుకున్న నూతన కమిటీ యువ వేగం కలగలిసిన వేళ, ప్రగతి పరుగులు పెట్టడం ఖాయమని స్పష్టమవుతోంది. సాంకేతికతను నమ్ముకుంటూ, నిధులను రాబడుతూ, పర్యావరణాన్ని కాపాడుతూ సాగుతున్న ఈ జైత్రయాత్ర మున్ముందు మరెన్నో మైలురాళ్లను అధిగమించనుంది. మొత్తానికి, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పెద్దల సహకారం.. యువ నాయకత్వం ఇచ్చిన అల్టిమేట్ బూస్ట్‌తో.. బండారి అనూష సతీశ్ లీడర్‌షిప్‌లో నూతన ఆదిలాబాద్, యావత్ తెలంగాణ మునిసిపల్ రంగంలోనే ఒక సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తూ ప్రగతి పథంలో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది.

అమృత్ తెలుగు దినపత్రిక తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ బండారి అనుష సతీష్ తెలిపారు



అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనుష సతీష్












# ఉద్యమ గడ్డ.. ఉమ్మడి ఆదిలాబాద్ !

**తొలి, మలి దశ పోరాటాల్లో ఉత్తర తెలంగాణ ముఖద్వారానిదే కీలకపాత్ర**

**మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమాన్ని రగిలించిన కొండా లక్ష్మణ్ బాపూజీ**

**టీఆర్ఎస్ ఆవిర్భావానికి ' జలదృశ్యం' వేదికగా బాపూజీ చరిత్రాత్మక నిర్ణయం**

**సకల జనుల సమ్మెలో ఉక్కు పిడికిలి బిగించిన సింగరేణి కార్మికులు**

**కొమురం భీమ్ స్ఫూర్తితో పోరుబాట పట్టిన విద్యార్థులు, అడవి బిడ్డలు**






అమృత్ తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో న్యూస్ దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాది చెరగని ముద్ర. జల్, జంగిల్, జమీన్ నినాదంతో రగిలిన కొమురం భీమ్ పౌరుషం ఈ గడ్డ సొంతం. ఆ పోరాట స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన తొలిదశ (1969), మలిదశ (2001–2014) ఉద్యమాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉక్కు పిడికిలి బిగించింది. ఉత్తర తెలంగాణ ముఖద్వారంగా ఉన్న ఈ ప్రాంతం ఉద్యమ సెగలను రాష్ట్ర నలుమూలలా వ్యాపింపజేయడంలో చరిత్రాత్మక పాత్ర పోషించింది. కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి ఉద్దండుల త్యాగాలు, సింగరేణి కార్మికుల పోరాట పటిమ, అడవి బిడ్డల ఆక్రోశం కలగలిపి ఆదిలాబాద్ ఉద్యమ ప్రస్థానాన్ని సువర్ణాక్షరాలతో లిఖించేలా చేశాయి.

### తొలిదశ ఉద్యమానికి ఊపిరి.. కొండా లక్ష్మణ్ బాపూజీ

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అనగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ముందు వరుసలో ఉంటుంది. ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్ పరిధిలో ఉన్న వాంకిడి గ్రామంలో జన్మించిన ఆయన.. జీవితాంతం తెలంగాణ ఆకాంక్షల కోసమే పరితపించారు. 1952లో జరిగిన నాన్–ముల్కీ గోబ్యాక్ ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇక 1969లో రగిలిన జై తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ఆయన చేసిన త్యాగం సాటిలేనిది. అప్పటి కాసు బ్రహ్మానంద రెడ్డి కేబినెట్ లో కీలక మంత్రిగా ఉన్న బాపూజీ.. తెలంగాణ ప్రజలపై జరుగుతున్న అణిచివేతను నిరసిస్తూ తన పదవిని తృణప్రాయంగా వదిలేశారు. తొలిదశ ఉద్యమంలో మంత్రి పదవికి రాజీనామా చేసిన ఏకైక నేతగా చరిత్రకెక్కారు. ఆయన నిర్ణయం యావత్ తెలంగాణలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసింది.

### మలిదశ పోరుకు 'జలదృశ్యం' వేదిక

బాపూజీ తెలంగాణ కోసం పదవులనే కాదు, తన సొంత ఆస్తులను సైతం త్యాగం చేశారు. 2001లో కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించినప్పుడు, ఆ పార్టీ కార్యకలాపాల కోసం హైదరాబాద్ లోని తన సొంత నివాసమైన 'జలదృశ్యం'ను ఉచితంగా అందించారు. మలిదశ ఉద్యమానికి అక్కడి నుంచే బలమైన పునాదులు పడ్డాయి. తుది శ్వాస విడిచే వరకు చేనేత కార్మికుల పక్షాన, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పక్షాన అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత శిఖరం కొండా లక్ష్మణ్ బాపూజీ.

### సింగరేణి కార్మికుల సకల జనుల సమ్మె

మలిదశ ఉద్యమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటం అద్వితీయం. ముఖ్యంగా జేఏసీ పిలుపునిచ్చిన 'సకల జనుల సమ్మె'లో సింగరేణి కార్మికుల పాత్ర అత్యంత కీలకం. బొగ్గు బావుల నుంచి కార్మికులు బయటకు వచ్చి ముప్పై ఐదు రోజుల పాటు ఉత్పత్తిని పూర్తిగా స్తంభింపజేశారు. మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ప్రాంతాలు ఉద్యమ నినాదాలతో దద్దరిల్లాయి. బొగ్గు రవాణా నిలిచిపోవడంతో దక్షిణ భారతదేశమంతా విద్యుత్ కోతలతో అల్లాడిపోయింది. ఈ పరిణామం ఢిల్లీ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. తెలంగాణ ఇస్తే తప్ప దేశానికి బొగ్గు అందదనే సంకేతాన్ని బలంగా పంపడంలో జిల్లా సింగరేణి కార్మికులు నూటికి నూరు శాతం సఫలమయ్యారు.

### కదిలిన అడవి బిడ్డలు.. గర్జించిన విద్యార్థులు

సింగరేణి కార్మికులతో పాటు అడవి బిడ్డలు, రైతులు, లాయర్లు, ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టారు. గిరిజన గూడేల నుంచి ఆదివాసీలు, లంబాడీలు తమ సంప్రదాయ ఆయుధాలు చేతబట్టి రోడ్ల పైకి వచ్చారు. ఎన్ హెచ్ 44 (జాతీయ రహదారి) పై వంటావార్పు, రాస్తారోకోలతో ట్రాఫిక్ ను రోజుల తరబడి నిలిపివేశారు. పల్లెపల్లె పట్టాలపైకి (రైల్ రోకో) కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు ట్రాక్ లపై బైఠాయించి ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య రైళ్ల రాకపోకలను స్తంభింపజేశారు. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. అక్రమ కేసులను ఎదుర్కొన్నారు. సాంస్కృతిక కళాకారులు తమ ఆటపాటలతో జిల్లా అంతటా తెలంగాణ భావజాలాన్ని పల్లెపల్లెకూ తీసుకెళ్లారు.

### పదవులను వదిలిన నేతలు

బాపూజీ స్ఫూర్తితో మలిదశ ఉద్యమంలోనూ పలువురు నేతలు తమ పదవులను త్యాగం చేశారు. ఎస్ వేణుగోపాలాచారి లాంటి సీనియర్ నేతలు తమ సొంత పార్టీలను వీడి టీఆర్ఎస్ లో చేరి ఉద్యమ వేదికపైకి వచ్చారు. గోండ్ వానా పోరాట సమితి లాంటి స్థానిక సంఘాలు గిరిజనులను ఏకం చేశాయి. ఉపాధ్యాయ సంఘాలు పెన్ డౌన్ తో విద్యా సంస్థలను మూసివేసి పోరాటంలో భాగమయ్యాయి.

ఇలా ఆరు దశాబ్దాల తెలంగాణ పోరాటంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తనదైన వీరోచిత ముద్ర వేసింది. కొమురంభీం భీమ్ ఆశయాలతో, కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగఫలంతో సాగిన ఈ ప్రస్థానం.. చివరకు 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో విజయతీరాలకు చేరుకుంది. రాష్ట్ర సాధనలో ఉమ్మడి జిల్లా చేసిన ఈ మహత్తర పోరాటం చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది.



















# పదవి లేకున్నా.. పోరు వీడలే!

ఆదిలాబాద్ గొంతుకగా మాజీ మంత్రి జోగు రామన్న
అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల కోసమే ఆరాటం
రైతుల సమస్యలపై పాలకుల తీరును ఎండగడుతూ వీడని పోరుబాట
మొన్న సోయా.. నేడు శనగ రైతుల కోసం రోడ్డెక్కిన నేత
జిల్లా అభివృద్ధి, సీసీఐ సాధన కోసం అలుపెరగని పోరాటం



నల్ల బ్యాడ్జీలతో నిరసన చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న





ఆదిలాబాద్, (అమృత్ తెలంగాణ): రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం. కొందరు నేతలు ఓడిపోతే ఇంటికే పరిమితం అవుతారు. కానీ మాజీ మంత్రి జోగు రామన్న తీరు అందుకు పూర్తి భిన్నం. దశాబ్దాలుగా ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఆయన.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైనా ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై గొంతెత్తుతున్నారు. పాలకుల తీరును ఎండగడుతూ, అన్నదాతల పక్షాన నిలబడి అలుపెరగని పోరాటం చేస్తున్నారు.

### తొలి కేబినెట్ లో చోటు.. జిల్లా అభివృద్ధికి బాటలు

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో కేసీఆర్ ఏర్పాటు చేసిన తొలి మంత్రివర్గంలో జోగు రామన్న కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు రోడ్లు, తాగునీరు, మౌలిక వసతులు కల్పించడంలో తనదైన మార్క్ చూపించారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ ఆయనకు రెండోసారి మంత్రి పదవి దక్కలేదు. అయినా ఏమాత్రం నిరాశ చెందకుండా జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారు. నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వచ్చారు.

### ఓడినా వీడని పోరుబాట..

2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జోగు రామన్న ఓటమిపాలయ్యారు. అయినా సరే, ఆయన ప్రజల సమస్యలను వదిలిపెట్టలేదు. పాలకుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, రైతుల కష్టాలపై రోడ్డెక్కి తీవ్రంగా పోరాడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఆయన చేస్తున్న తాజా ఉద్యమాలు పాలకుల్లో గుబులు పుట్టిస్తున్నాయి.

### అన్నదాతల కోసం..

జోగు రామన్న ప్రధానంగా రైతుల పక్షాన నిలబడి పోరాటాలు చేస్తున్నారు. రంగు మారిన సోయాబీన్ పంటను ప్రభుత్వమే ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో పాటు, ఆదిలాబాద్ కలెక్టరేట్ ను ముట్టడించారు. రైతుల కష్టాలు తీర్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. ఆ మరుసటి రోజే జిల్లా బంద్ కు పిలుపునిచ్చారు. ఆర్టీసీ బస్సులను అడ్డుకుని డిపో ముందు బైఠాయించిన ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. అటు యూరియా కొరతపై కూడా ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. షాపుల్లో ఎరువులు లేకుండా ఆన్ లైన్ యాప్ పెడితే ఏం లాభం అంటూ పాలకులను ప్రశ్నించారు.



పోలీసులు అరెస్టు చేస్తున్న దృశ్యం

శనగ, జొన్న రైతుల కోసం రాస్తారోకో

బేల మండలంలోని గొబ్బాయి గ్రామ సమీపంలో రైతులు పండించిన జొన్నలు, శనగలు కొనుగోలు చేయడానికి వెంటనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రామన్న భారీ రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. పంటను కొనుగోలు చేయడంలో యంత్రాంగం విఫలమైందని మండిపడ్డారు.

### సీసీఐ సాధన కోసం గళం..

కేవలం రైతుల సమస్యలే కాకుండా జిల్లా యువతకు ఉపాధి కల్పించే అంశాలపైనా రామన్న పోరాడుతున్నారు. దశాబ్దాలుగా మూతపడిన ఆదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) యూనిట్ ను పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తున్నారు. సీసీఐ సాధన కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల వైఖరిని ప్రశ్నించారు. ఇలా అధికార పదవి లేకపోయినా ఆదిలాబాద్ ప్రజల కోసం, రైతుల కోసం మాజీ మంత్రి జోగు రామన్న చేస్తున్న నిరంతర పోరాటాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజాక్షేత్రంలో ఆయన నిబద్ధతకు ఇవి అద్దం పడుతున్నాయి.తెలంగాణా రాష్ట్రప్రజలకు మరియు అదిలాబాద్ జిల్లా ప్రజలకు అమృత్తెలంగాణా తెలుగు దినపత్రికతో తెలిపారు.



















# ఏజెన్సీ ఆశాకిరణం!

**ఖానాపూర్ రూపురేఖలు మారుస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**ముక్కోణపు భౌగోళిక పరిస్థితుల్లోనూ అధికారులతో అద్భుత సమన్వయం**
**రెండున్నరేళ్లలో మారుమూల గిరిజన గూడేలకు పక్కా రోడ్లు, తాగునీరు**
**పోడు భూముల సమస్యల పరిష్కారంలో అటవీ బిడ్డలకు అండగా నిలిచిన వైనం**
**అటు డీసీసీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతం.. ఇటు ప్రజాసేవలో ఆదర్శం**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాలువతో సన్మానం చేస్తున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్



డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క కొమురం భీం ఫోటోను ఇస్తున్న దృశ్యం



మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ఖానాపూర్, నియోజవర్గ న్యూస్ (అమృత్ తెలంగాణ): ప్రజాస్వామ్యంలో నికార్సయిన నాయకుడు గెలిస్తే ఆ ప్రాంత రూపురేఖలు ఎలా మారుతాయో చెప్పడానికి ఖానాపూర్ నియోజకవర్గమే సజీవ సాక్ష్యం. ఇందిరమ్మ ఇంట్లో నివాసం ఉండే ఒక సామాన్యుడిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఆదరించింది. పార్టీ నమ్మకాన్ని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెడ్మ బొజ్జు పటేల్ ఘన విజయం సాధించారు. అప్పటి నుంచి గడిచిన రెండున్నరేళ్ల కాలంలో ఖానాపూర్ నియోజకవర్గంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ఆయన నడుంబిగించారు. ఏజెన్సీ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ అటవీ బిడ్డలకు ఆశాకిరణంగా మారారు. ఒకవైపు ఎమ్మెల్యేగా ప్రజా పాలన సాగిస్తూనే, మరోవైపు నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంలో తనదైన ముద్ర వేస్తున్నారు.

**మూడు జిల్లాల సమన్వయం.. కత్తిమీద సాము**

ఖానాపూర్ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకమైన భౌగోళిక నేపథ్యం ఉంది. ఈ నియోజకవర్గం నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల భౌగోళిక సరిహద్దులు పంచుకుంటూ మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉంటుంది. ఇలాంటి నియోజకవర్గంలో ఏ చిన్న అభివృద్ధి పని చేయాలన్నా, సమస్య పరిష్కరించాలన్నా ఆయా జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవడం కత్తిమీద సాము లాంటిదే. కానీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తనదైన వ్యూహంతో, ఓర్పుతో ఈ మూడు జిల్లాల ఉన్నతాధికారులను ఒకే తాటిపైకి తెస్తున్నారు. నిరంతర సమీక్షలు, ఫాలో అప్ లతో ఖానాపూర్ పరిధిలోని ఏ మండలానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా నిధులు రాబడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**రెండున్నరేళ్లలో పరుగులెత్తిన ప్రగతి**

ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వెడ్మ బొజ్జు పటేల్ పల్లెబాట పట్టారు. ఏజెన్సీలోని మారుమూల తండాలు, గోండు గూడేల్లో స్వయంగా పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్నారు. గత రెండున్నరేళ్లలో ఆయన సాధించిన విజయాలు ఎన్నో ఉన్నాయి. అటవీ బిడ్డలకు అతి పెద్ద సమస్య అయిన పోడు భూములకు పట్టాలు ఇప్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. అటవీ, రెవెన్యూ అధికారులతో జాయింట్ సర్వేలు చేయించి అర్హులైన ప్రతి గిరిజనుడికి పట్టాలు అందేలా తీవ్ర కృషి చేశారు. వర్షాకాలం వస్తే వాగులు వంకలు పొంగి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే మారుమూల గూడేలకు కోట్లాది రూపాయల వ్యయంతో హైలెవల్ వంతెనలు, పక్కా తారు రోడ్లు మంజూరు చేయించారు. కడెం తదితర ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల్లోని ముంపు బాధితులకు అండగా నిలిచారు. ఏజెన్సీ ప్రాంతంలో విష జ్వరాలు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్ సీ) ఆధునీకరించారు. ఆసుపత్రుల్లో వైద్యులు, మందుల కొరత లేకుండా చూశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో వసతులను మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందేలా పర్యవేక్షిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి (ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్), గృహ జ్యోతి తదితర పథకాలు అక్షరాస్యత తక్కువగా ఉన్న అటవీ బిడ్డల గడపకు చేరేలా అధికారులను అప్రమత్తం చేశారు. రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో వేలాది రూపాయలు జమ అయ్యేలా పర్యవేక్షించారు.



సీఎం రేవంత్ రెడ్డిని కుటుంబ సభ్యులతో కలిసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ దృశ్యం



**పార్టీకి పెద్దదిక్కుగా..**

డీసీసీ అధ్యక్షుడి పాత్రలో ఓ వైపు ప్రజా ప్రతినిధిగా తీరిక లేకుండా ఉంటూనే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వెడ్మ బొజ్జు పటేల్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. తన ఎదుగుదలకు కారణమైన పార్టీ రుణం తీర్చుకునేందుకు బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను కలుపుకుని పోతున్నారు. పాత, కొత్త నాయకుల మధ్య సమన్వయం చేసుకుంటూ.. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు దక్కేలా చేస్తున్నారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తూ అధిష్టానం వద్ద మంచి మార్కులు కొట్టేశారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న సామాన్యుడు చట్టసభలకు వెళితే అభివృద్ధి ఎలా ఉంటుందో వెడ్మ బొజ్జు పటేల్ తన రెండున్నరేళ్ల పాలన ద్వారా నిరూపించారు. భవిష్యత్తులో ఖానాపూర్ ను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఆయన అడుగులు వేస్తున్నారు.






























Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com